నమస్తే తెలంగాణ
రంగారెడ్డి
I హైదరాబాద్, శుక్రవారం 3 మే 2024 RANGAREDDY

## పెరిగిన పోలింగ్ సమయాన్ని
# సద్వినియోగం చేసుకోవాలి

-రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక

రంగారెడ్డి, మే 2(నమస్తే తెలంగాణ): పార్లమెంటు ఎన్నికల్లో పెంచిన పోలింగ్ సమయాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి తీవ్రత, పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ తక్కువగా నమోదు కావడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని, వివిధ వర్గాల వారి అభ్యర్థన మేరకు పోలింగ్ సమయాన్ని ఒక గంట పెంచుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. వాస్తవానికి సాధారణ ఎన్నికల్లో పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉండగా, భారత ఎన్నికల సంఘం నిర్ణయంతో సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగనుందని తెలిపారు. దీని వల్ల ఉద్యోగులు, వ్యాపారస్తులు, కార్మికులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు మరింత వెసులుబాటు లభించిందని పేర్కొన్నారు.

# పార్టీలు మారిన వారిని ఓడించాలి

ఎమ్మెల్యే కాలె యాదయ్య


మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదయ్య

నవాబుపేట, మే 2: బీఆర్ఎస్ నుంచి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య ఓటర్లను కోరారు. నవాబుపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలు మారిన వ్యక్తులను ఓడించి తగ్గిన బుద్ధి చెప్పాలన్నారు. నిజమైన బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవ్వరూ వెళ్లడంలేదని డబ్బులకు కక్కుర్తి పడిన కొంతమంది తమ స్వలాభం కోసం వెళ్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ శ్రేణులు మరింత ఉత్సాహంతో పనిచేసి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు.


తాండూరు సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి, చిత్రంలో ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, రోహిత్‌రెడ్డి

## బీజేపీ మాయలో పడొద్దు..
# కాంగ్రెస్‌ను నమ్మొద్దు

**అన్ని వర్గాలకు అండగా ఉంటా : కాసాని జ్ఞానేశ్వర్, బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి**

పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గాభివృద్ధికి కృషి చేస్తా. అన్ని వర్గాలకు అండగా ఉంటా. ఉమ్మడి రంగారెడ్డి జిల్లావాసులతో మంచి సంబంధాలు న్నాయి. గతంలో జడ్పీచైర్మన్‌గా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశా. బీఆర్ఎస్ హయాం లోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. ఐదు నెలల క్రితం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు, విద్యుత్తు సమస్యలు మొదలయ్యాయి.

- పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- ఆరు గ్యారెంటీల్లో ఒక్క హామీనీ కాంగ్రెస్ నెరవేరలేదు
- ప్రజలు మరోసారి మోసపోవద్దు
- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి
- తాండూరు, పూడూరు మండలాల్లో ప్రజా ఆశీర్వాద సభ.. ధారూరు లో కార్యకర్తల సమావేశం
- పాల్గొన్న బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, తాండూరు, పరిగి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యేలు రోహిత్‌రెడ్డి, మహేశ్ రెడ్డి, ఆనంద్

తాండూరు/పూడూరు/ధారూరు, మే 2 : పదేండ్ల పాలనలో తెలంగాణకు అన్యాయం చేసిన బీజేపీ మాయలో పడొద్దని.. ఎన్నికల్లో ప్రజలను ఆరు గ్యారెంటీలంటూ మభ్యపెట్టి.. ఉత్తమాటలు, ఉద్దెరహామీలు ఇచ్చిన కాంగ్రెస్‌ను మరోసారి నమ్మి మోసపోకూడదని.. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సూచించారు. గురువారం తాండూరు సమీపంలోని లక్ష్మీనారాయణపూర్ దగ్గర పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా యాలాల, బషీరాబాద్ మండలాల బీఆర్ఎస్ ఆశీర్వాద సభ..పూడూరు మండలంలోని మన్నెగూడలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ.. ధారూరు మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆమె.. బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, తాండూరు, వికారాబాద్, పరిగి మాజీ ఎమ్మెల్యేలు రోహిత్‌రెడ్డి, ఆనంద్, మహేశ్‌రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలన తెలంగాణలో స్వర్ణ యుగమన్నారు. ప్రజలకు కావాల్సిన అన్ని వసతులతోపాటు రాష్ట్రాభివృద్ధికి బీఆర్ఎస్ కృషి చేసిందన్నారు. బీఆర్ఎస్‌లో పదవులు అనుభవించి పార్టీలు మారిన వారికి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. ఈ ప్రాంత ప్రజలకు తెలియని రంజిత్‌రెడ్డిని కేసీఆర్ పిలుపు మేరకు ఎంపీగా గెలిపించామని.. రెండు సార్లు బీఆర్ఎస్ 'కారు' గుర్తుపై గెలిచిన వారు ఇప్పుడు మనకు ప్రత్యర్థులుగా పోటీ చేస్తున్నారని..వారికి ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కి ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధే కనిపిస్తుందన్నారు. రంజిత్‌రెడ్డికి కేసీఆర్, కేటీఆర్ ఎంతో ప్రాధాన్యమిచ్చారని.. చేవెళ్ల టికె ట్ కేటాయించిన తర్వాత కేసీఆర్‌ను మోసం చేసి ఆయన కాంగ్రెస్‌లో చేరారని మం డిపడ్డారు. బీఆర్ఎస్ నుంచి చేవెళ్ల అభ్యర్థిగా బరిలో ఉన్న కాసాని జ్ఞానేశ్వర్‌కు భారీ మెజార్టీతో గెలిపించాలని సబితారెడ్డి సూచించారు. ఆయన జడ్పీ చైర్మన్‌గా రంగారెడ్డి జిల్లా అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని.. బీఆర్ఎస్ పాలనే బాగున్నదని వారు గ్రహించారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి 12 సీట్లు వచ్చే అవకాశమున్నదని తెలియడంతో కాంగ్రెస్, బీజేపీల్లో భయం పట్టుకున్నదన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండి అభ్యర్థుల గెలుపునకు సైనికుల్లా పని చేయాలని సూచించారు. మాజీ మంత్రి సబితారెడ్డి, మహేశ్‌రెడ్డి సమక్షంలో సిరిగాయపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌తో సహా 15 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్‌కుమార్, చేవెళ్ల ఎన్నికల ఇన్‌చార్జి రాంబాబు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీశైల్‌రెడ్డి, ఎంపీపీ మల్లేశం, జడ్పీటీసీ మేఘమాల, రాంచందర్, రాష్ట్ర నాయకుడు అనిల్‌రెడ్డి, యాలాల, బషీరాబాద్, ధారూరు మండలాల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్, వెంకటయ్య, రామ న్న, వినోద్, వేణుగోపాల్‌రెడ్డి, సంతోష్‌కుమార్, రాములు సత్యానారాయణరెడ్డి, అంజ య్య, లక్ష్మయ్య, సుధాకర్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, దేవేందర్, వెంకటయ్య, విజయ్ కుమార్, యాత్రగౌడ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

### చేవెళ్ల గడ్డ.. బీఆర్ అడ్డా..
-మెతుకు ఆనంద్, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే

కాసాని గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి. తెలంగాణ ప్రజలకు రేవంత్‌రెడ్డిపై నమ్మకం పోయింది. ఆరు గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేశాడు. ఒక్క హామీని సరిగ్గా నెరవేర్చలేదు. విద్యుత్తు, తాగునీటి ఇబ్బందులు మొదలయ్యాయి. ఎవరు అధికారంలో ఉంటే మంచి జరుగుతుందో ప్రజలు గుర్తించారు. చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురడం ఖాయం. వెన్నుపోటుదారులకు బుద్ధి చెప్పాలి.

### పార్టీలకతీతంగా కృషి చేయాలి
-నాగేందర్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకుడు

బీసీలందరూ పార్టీలకతీతంగా కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు కృషి చేయాలి. ఆయన బీసీల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. బీసీ బిడ్డను గెలిపించి బీసీల ఆత్మగౌరవాన్ని చాటాలి. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించాలి.

### కాసానిని గెలిపించుకుందాం..
- మహేశ్‌రెడ్డి, పరిగి మాజీ ఎమ్మెల్యే

కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు అందరం ఐక్యంగా కృషి చేద్దాం. అలవి కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నది. దాదాపు ఐదు నెలలు దాటినా ఏ ఒక్క హామీనీ నెరవేర్చలేదు. ప్రజలను మోసం చేసిన రేవంత్ ప్రభుత్వానికి ఓటు ద్వారా ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి. కేసీఆర్‌తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. పార్లమెంట్‌లో రాష్ట్ర సమస్యల గురించి మాట్లాడాలంటే బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభకు వెళ్లాల్సిన అవసరం చాలా ఉన్నది. అందువల్ల అందరం కలిసి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం.



### కాంగ్రెస్‌తో అన్నీ కష్టాలే..
-రోహిత్‌రెడ్డి, తాండూరు మాజీ ఎమ్మెల్యే

అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలంటూ ముంచిన రేవంత్‌రెడ్డికి ఎంపీ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలి. బడేబాయ్.. ఛోటే బాయ్‌ని నమ్మితే అన్యాయమే. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు, రైతులకు మంచి జరిగితే కాంగ్రెస్ పాలనలో అన్ని కష్టాలే మొదలయ్యా యి. పార్టీలోనే ఉంటూ వికారాబాద్ జిల్లాలోని ఎమ్మెల్యేలను ఓడించేందుకు కుట్ర పన్నిన ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ సునీతారెడ్డికి సరైన గుణపాఠం చెబుతాం. వారు ఎక్కడ నిలబడ్డా రిటర్న్ గిఫ్టు కచ్చితంగా ఇస్తాం. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేత, అన్ని వర్గాలకు ఆప్తుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి కృషి చేసిన కాసాని జ్ఞానేశ్వర్‌ను బీఆర్ఎస్ పార్టీ తరపున ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. అందుకు తాండూరు నుంచి లక్షకు పైగా ఓట్ల మెజార్టీ ఇద్దాం. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినా నైతికంగా మనమే గెలిచాం. తాండూరు బిడ్డగా ఊపిరి ఉన్నంత వరకూ ఈ ప్రాంత ప్రజలకు సేవ చేస్తా. బీఆర్ఎస్ పార్టీ మారేది లేదు.. కాంగ్రెస్, బీజేపీకి ఎదురుగా నిలబడుతా.


తాండూరు సభకు భారీగా హాజరైన జనం


ఆమనగల్లు గిరిజన గర్జన సభలో కిక్కిరిసిన జనం

# కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- బీఆర్ఎస్ పార్టీ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్
- మండల కేంద్రంలో గిరిజన గర్జన
- అధిక సంఖ్యలో హాజరైన గిరిజన సోదరులు



మాట్లాడుతున్న అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, పక్కన మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా

ఆమనగల్లు, మే 2 : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆమనగల్లు మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన గిరిజన గర్జన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముం దుగా పట్టణంలోని సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం జాతీయ రహదారి గుండా ర్యాలీ నిర్వహించి శ్రీలక్ష్మి గార్డెన్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ.. అప్పటి సీఎం కేసీఆర్ సహకారంతో గురుకులాల కార్యదర్శిగా పనిచేసి 10 లక్షల మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపినట్లు.. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మాలవాత్ పూర్ణలాంటి ఎంతో మంది బిడ్డల ను ప్రయోజకులుగా తీర్చిదిద్దినట్లు గుర్తు చేశారు. పదవీ కాలం ఏడేండ్లు ఉన్నా ప్రజాసేవే పరమావధిగా భావించి పదవికి రాజీనామా చేశానన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సీఎం కాగానే తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనుల చిరకాల కోరికను నెరవేర్చారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు కష్టాలు మొదలయ్యాయన్నారు. తాగు, సాగు నీరుతోపాటు విద్యుత్తు కోతలతో మహిళలు, అన్న దాతలు అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. అమలు కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు సూచించారు. మే 13న జరుగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపిస్తే అన్ని వర్గాలకు అండగా ఉండడంతోపాటు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ విద్యావంతుడైన ఆర్ఎస్పీని గెలిపించాలని ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. పార్లమెంట్‌లో మన వాణిని వినిపించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి చాడ కిషన్‌రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జి అభిలాష్ రావు, గిరిజన కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాల్యానాయక్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్, జడ్పీటీసీలు అనురాధ, దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, మున్సిపల్ చైర్మన్ సత్యం, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు ,బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దోనాదుల కుమార్, ఎంపీటీసీ సరిత, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు అర్జున్‌రావు, జైపాల్‌రెడ్డి, శంకర్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు పత్యానాయక్, కౌన్సిలర్ రాధమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఖలీల్, శ్రీనివాస్, రఘు, శ్రీనివాస్ యాదవ్, చందు, సుభాష్, ప్రసాద్, వెంకటేశ్, సతీశ్, రమేశ్‌నాయక్, సైదుల్‌గౌడ్, యాదయ్య, కిరణ్ కుమార్, రంజిత్, అబ్బు, హనీఫ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచే.. హోం ఓటింగ్..

*85 ఏండ్లు దాటిన వృద్ధులు, దివ్యాంగులకు అవకాశం*

*ఇంటి నుంచే ఓటింగ్ వేయనున్న 1,449 మంది..*




రంగారెడ్డి, మే 2 (నమస్తే తెలంగాణ): పోలింగ్ కేంద్రాలకు రాలేని పరిస్థితిలో ఉన్న వృ ద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకోలేక పోతుండడం.. పోలింగ్ శాతం పై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నది. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటును కల్పించింది. జిల్లాలో ఈనెల 3 నుంచి 8 వరకు చేపట్టనున్న హోం ఓటింగ్‌కు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. 961 మంది వృద్ధులు, 488 మంది దివ్యాంగులు, ఎస్సెన్షియల్ సర్వీసెస్‌కు చెందిన 39 మంది ఇంటి నుంచే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 69 బృందాలను ఏర్పాటు చేశారు.

### జిల్లాలో 64,917 మందికి 1,449 మందే దరఖాస్తు..

ప్రతి ఎన్నికలోనూ పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటు న్నా ఆశించిన స్థాయిలో మాత్రం పోలింగ్ నమోదు కావడంలేదు. ఇందుకు చాలా మంది వృద్ధులు, దివ్యాంగులు ఓటింగ్‌కు దూరంగా ఉండడం ఓ కారణంగా చెప్పొచ్చు. అంతే కాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు వీల్‌చైర్లతోపాటు ఇతర వసతులు కల్పిస్తు న్నా వృద్ధులు, దివ్యాంగులను పోలింగ్ కేంద్రాల వరకు తీసుకురావడమే పెద్ద సమస్యగా మారుతున్నది. ఈ పరిస్థితుల్లో చాలా మంది ఓటు హక్కును వినియోగించుకోలేక పోతున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఎన్నికల సంఘం హోం ఓటింగ్‌కు అవకాశం కల్పించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 80 ఏండ్ల వారికి అవకాశం కల్పించిన ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల్లో వయో పరిమితిని 85 ఏండ్లకు పెంచింది. అలాగే 40 శాతం వైకల్యం ఉన్న దివ్యాంగులు సైతం ఇంటి నుంచే ఓటు వేసేలా ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు అధికారులు ఓటరు జాబితానుసరించి జిల్లాలో 85 ఏండ్లకు పైబడిన వారిని, దివ్యాంగులను గుర్తించారు. అధికారులు గుర్తించిన ప్రకారం.. జిల్లాలో 85 ఏండ్లు దాటినవారు మొత్తం 19,350 మంది ఉన్నట్లు తేలింది. ఇందులో పురుషులు 8,729 మంది ఉండగా స్త్రీలు 10,619మంది, థర్డ్ జెండర్స్ ఇద్దరు ఉన్నారు. అలాగే 40 శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులు జిల్లాలో 45,567 మంది ఉన్నట్లు గుర్తించారు. ఇందులో పురుషులు 24,861మంది, స్త్రీలు 20,701మంది, థర్డ్ జెండర్స్ ఐదుగురు న్నారు. పోస్టల్ బ్యాలెట్ మాదిరిగానే హోంఓటింగ్‌కు ముందస్తుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉండడంతో ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇం దుకు సంబంధించి బీఎల్వోలు అర్హులైన వారందరికీ ఫారం 12–డీని పంపిణీ చేశారు. అయితే హోంఓటింగ్‌కు కేవలం 1,449 మంది వృద్ధులు, దివ్యాంగులు మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. మంచానికే పరిమితమైన వారు..అచేతన స్థితిలో ఉన్నవారు మాత్రమే హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారని అధికారులు చెబుతున్నారు. చాలా మంది పోలింగ్ కేంద్రాలకొచ్చి ఓటు వేసేందుకు ఆసక్తి చూపడం వల్ల హోం ఓటింగ్ ఓటర్ల సంఖ్య తక్కువగా నమోదైనట్లు వారు పేర్కొంటున్నారు.

### పకడ్బందీ ఏర్పాట్లు..

జిల్లాలో హోం ఓటింగ్ ప్రక్రియ నిర్వహణకు ఎన్నికల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. అర్హత పొందిన ఓటర్ల ఇంటింటికెళ్లి ఎన్నికల నియమావళికి లోబడి ఓటు వేసేలా చర్యలు తీసుకోనున్నారు. జిల్లాలోని 69 రూట్లలో ప్రత్యేకంగా 69 బృందాలను ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో సూక్ష్మ పరిశీలకుడు, సెక్టోరల్, పోలింగ్ అధికారులు, పోలీస్, రూట్ ఆఫీసర్లు, వీడియోగ్రాఫర్ ఉంటారు. ఏ రోజు ఓటు వేయాలో ముందుగానే నిర్ణయించిన తేదీన సంబంధిత అధికారుల బృందం ఇంటింటికెళ్లి హోం ఓటింగ్ ప్రక్రియను చేపడుతుంది. పోలింగ్ బూత్‌లో మాదిరిగానే బ్యాలెట్ పేపర్‌పై రహస్యంగా ఓటు వేసేలా ఏర్పాట్లు చేసి ఆ ఓటును సీల్ చేసిన తర్వాత స్థానిక తహసీల్దార్ కార్యాలయం ద్వారా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి పంపిస్తారు. ఈ ప్రక్రియ అంతా వీడియో తీస్తారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి హోం ఓటింగ్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది.

**హోం ఓటింగ్ వివరాలు ఇలా..**

| నియోజకవర్గం | వృద్ధులు | దివ్యాంగులు | ఎస్సెన్షియల్ సర్వీసెస్ |
|---|---|---|---|
| ఇబ్రహీంపట్నం | 23 | 19 | 03 |
| ఎల్బీనగర్ | 179 | 34 | 0 |
| మహేశ్వరం | 124 | 103 | 07 |
| రాజేంద్రనగర్ | 127 | 91 | 04 |
| శేరిలింగంపల్లి | 177 | 42 | 03 |
| చేవెళ్ల | 201 | 135 | 06 |
| కల్వకుర్తి | 58 | 30 | 03 |
| షాద్‌నగర్ | 72 | 34 | 13 |
| మొత్తం | 961 | 488 | 39 |